


చలిజ్వరంతో ఒణికి పోతున్నాడు తాత. ఎడు కున్న కుక్కిమంచంలోంచి లేవలేకపోతున్నాడు. నాలుగు రోజుల నుంచి గంజినీళ్ళు కూడా పోసే దిక్కులేక అస్థిపంజరంలా, ముడుచుకుపోయి మూడంకె వేసినట్లు మహాల్సగతా పడి ఉన్నాడు.

తను జ్వరంతో చచ్చిపోతున్నందుకు తాతకి బాధగా లేదు. తనెప్పుడో అప్పుడు రాలిపోవలసిన వాడే. తనకోసం ఏడ్చేవాళ్ళు, తను ఏడవవలసిన వాళ్ళు ఎవరూ లేరు. అయితే, అందుకే. కేవలం ఇలా దిక్కులేని చావు చచ్చిపోతున్నందుకే మరీ బాధగా ఉంది.

తను బరువు లాగించటానికి ఇంటి బాధ్యతలేమి లేవు. కానీ వూరి వారి బరువు లాగి లాగి, వారి గమ్యాలకీ, బాధ్యతలతో చేర్చటంతో తన రెక్కలు అలిసిపోయాయి. కొన్నాళ్ళు — సైకిలు కూడా లేని రిక్షాని భుజాల మీద మోసి మోసి, తన భుజాలు అలిసిపోయాయ్. ఆ రెక్కలమ్మిన కష్టానికి ఫలితంగా రిక్షాకి సైకిలు తెచ్చించుకున్నాక, కాళ్ళల్లో కండలు కరగటం మొదలు పెట్టాయి.

అయితే ఎంతోమందిని తన రిక్షాలో గమ్యాలకి చేర్చగలిగిన తాతకి ... డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళటానికి ఏ రిక్షా రాలేదు. ఎందరో నాయకులు వినాయకులు, ప్రముఖులు, పెద్దలు అవసరానికి హడావుడిగా తననీ, తన రిక్షానీ ఉపయోగించుకున్నా తాను వాళ్ళకి లీలగా మాత్రం గుర్తుంటానా? ఎందుకుంటాను. రిక్షావాణ్ణి, ఆటోవాణి, టాక్సీవాణి ఇలా అందర్నీ అందరూ, గుర్తించుకుంటూపోతే ఈ పెద్ద అగ్గలెందుకుంటాయి? అయినా తన వాళ్ళకే తను గుర్తులేదు. అందుకేగా ఈవాడింత దిక్కులేని వాడయ్యాడు.

చిన్నవాడు, పిరికోరి, పేదవాడు కూతుర్ని లంగిని మనసారా మనువాడాడు. అయితే ఏం? దాని కళ్ళకి తను ఎక్కువరోజులు అందంగా కనిపించలేదో, తన పేదరికం దానికి విసుగెత్తిందో మరి? ఆ టాక్సీ డ్రైవరు ఎంకటేసు గాడితో లేచి పోయింది. నాలుగు నెలల పసిదాన్ని కూడా తన వంకన పడేసి దాని సుఖం అది చూసుకుంది. ఆ పసిదాన్ని తను పెంచటం చేతకాక, ఖర్మలో మనువాడలేక అన్యాయంగా చంపేశాడు వేళకి పాలు గూడా పట్టించలేక. అందుకే అనాటి నుంచీ తనకి ఆడదంటే అసహ్యం పుట్టింది. సీతమ్మ తల్లినీ, అనసూయ తల్లినీ తల్చుకునే పుణ్య గడ్డ మీద, ఇటువంటి ఆడాళ్ళు, ఎందుకు పుడుతున్నారో అని అనుకునే తనకి, ఆడజాతి మీదా, వారి బుద్ధుల మీదా, అందుకు ఉసిగొల్పే పరిస్థితుల మీదా, కోపం పుడుతుంది. అనుభవాలు, ఫ్యాషన్లు చూసి, జనం పూర్తిగా చెడి పోతున్నారు — అనుకునేవాడు. అందుకే ఇక పెళ్ళి పూసెత్తకుండా, బ్రతుకు బండిని, రిక్షా లాగినట్టే లాగిం చేశాడు. అయితే చెమటోడ్చి నానా తిప్పలు పడి ఏవి చేసినా, ఈనాడిలా చివరి దశలో గుక్కెడు నీళ్ళుపోసే దిక్కులేక పడి ఉన్నాడు. ప్రాణం ఉండీలేనట్లు, మసకగా అటునించి ఇటువత్తిగిలాడు.

ఇంతలో తనలాగే రిక్షా తొక్కే రాములు, మూడు రోజుల్నుంచీ, తాత కనబడక పోవటంతో తాతకేమైందబ్బా! అనుకుంటూ గుడిసెలో ప్రవేశించాడు.

"అయ్యో! తాతా! ఏమైంది ఏమైంది నీకు? ఏం ఒంట్లో బాగుండలేదా?" అంటూ తట్టి ఒంటి మీద చెయ్యి వేసే సరికి ఒళ్ళు పెనంలా కాలిపోతోంది. "అయ్యయ్యో ఎంతపనైంది తాతా? నువ్వింకా కనిపించకపోతే వూరికేవెమో అనుకున్నాను. కొంచెం ఎవరితో నైనా కబురైనా పెట్టకూడదా నాకు?" అంటూ గబగబా తాతని తన భుజాన వేసుకుని, రిక్షాలోనే సీటుకి జారగిలచేసి ఎడాక బెట్టాడు. దగ్గరల్లోనే ఉన్న క్లినిక్‌కి, వేగంగా తీసుకుపోయాడు.

ఆ క్లినిక్ చాలా ఖరీదుగా ఉంది. ఆవీధికి అదొక్కటే కావటంతో రష్‌గా కూడా ఉంది. డాక్టరు కూడా ఈ మధ్య పారిన్ నుంచి కొత్తగా దిగుమతి అయి చుట్టూ పక్కల దగ్గరల్లో మరెవరూ పోటీ లేకుండా చూసుకుని కొత్తగా ఓపెన్ చేశాడేమో మకుటంలేని మహారాజులా ఖరీదు ఖరీదుగా ఉన్నాడు. అక్కడున్న రోగులలో సగానికి సగం మంది ఖరీదుగానే ఉన్నారు. బొత్తిగా ఖరీదులేని నిరు పేదలు నేలమీద కూర్చున్నారు. కూర్చోలేక మూలుగుతూ ఒరిగి పడుకుంటున్నారు. ఒకమాదిరి ఖరీదైన వారు బెంచీల మీదా, ఇంకా ఖరీదైన వాళ్ళు కుర్చీలలోనూ, మరీ ఖరీదు మనుషులు సోఫాలలోనూ కూర్చున్నారు. వాళ్ళ రోగాలు కూడా పైకి కనపడనంత ఖరీదుగా ఉన్నాయ్. ఇక పోతే వీళ్ళందర్నీ మించిన వాళ్ళు ఆకు మేఘాలమీద కారులో దిగి, క్యూ పద్ధతన్నది లేకుండా, నేరుగానే డాక్టరు గారి రూమ్‌లోకెళ్ళి తను పని పూర్తి చేసుకుని వెళ్ళి పోతున్నారు. అందుకే కుర్చీలకీ, బెంచీలకే వంతు రావటల్లేదు. ఇక నేల మీద వాళ్ళగతి నెలపాటే!

ఎవరికి సీరియస్‌గా ఉంది? ఎవరు ముందొచ్చారు? అన్న దాని కంటే ఎవరెంత ఖరీదు? ఎవరు తనకి సన్నిహితులు, అన్నదే ఇక్కడ ప్రశ్న.

హమ్మయ్య! తనవంతు రాబోతోంది. అని ఒకటీ, రెండూ లెక్క పెట్టుకునేలోగా మరో ఖరీదైన కారో, స్కూటరో రావటం నాయకులో, వినాయకులో, విలాసినిలో, వరూధినిలో దిగటం గదిలోకి వెళ్ళు అయిందూ, పదీ, పదిహేనూ, ఇరవై. పోనీ ఓ అరగంటంత సేపు ఆతర్వాత, నవ్వుతూ, తుళ్ళుతూ మందు కోసం వచ్చారా, మంతనాలకి వచ్చారా అన్నట్లు కిలకిలా, గలగల లాడుతూ బయ

టికి రావటం. పాపం! ముక్కుతూ, మూల్గుతూ ఏడుస్తున్న పేషెంట్లకివి ఇవేం అర్థంకావు!

ఈ డాక్టరు బాబు కాస్త మందు ఇచ్చి ముందో వేసి తమ బాధని తొందరగా పోగొట్టమని కనిపించని దేముడికీ, కనుపిస్తూ కరుణించని డాక్టరుకీ బాధతో చేతులు జోడిస్తున్నారు. డాక్టరు అమరేంద్ర మంచి పేరు, ప్రఖ్యాతులున్న వాడే. ఈ మధ్యే ఇండియాకి రావటంవల్ల, అంతకు ముందిక్కడ విడిచి వెళ్ళిన హితుల్నీ, సన్నిహితుల్నీ, స్నేహితుల్నీ అక్కడి కొత్త పోకడలతో కలిసి, విష్ చేసుకోవడం, రిసీవ్ చేసుకోవటంతో ఎక్కడ టైము సరిపోవడంలేదు. పైగా, ఇల్లు క్లినిక్ ఒకటే కావటం మరింత ఇబ్బందిగా ఉంది. ఇంకా పెళ్ళి చేసుకోక పోయినా బ్రహ్మచారి మాత్రం కాదు. అతని దృష్టిలో "పెళ్ళి లేనిపోని బర్డెన్" అందుకే రెండు చేతులా ఆర్జిస్తూ హాయిగా బ్రతుకుతున్నాడు. ఈ మధ్య కొన్నాళ్ళుగా ఫారిన్ వెళ్ళిపోవటం వల్ల ఇన్నాళ్ళ ఎడబాటునీ సహించలేక కలుసుకోవాలని వస్తున్న హితులు, గర్ల్ ఫ్రెండ్సు ఇంచుమించు ఒకే టైముకి రావటంతో కాస్త వృత్తి ధర్మానికి ఆటంకం కలుగుతుంది. అసలు మరి ఈ ప్రాక్టీసు ఎప్పుడూ ఉండేదే. అర్థరాత్రి నిద్దట్లో కూడా పేషంట్లు వచ్చి పిలిస్తే వెళ్ళాల్సిందే. కొందరు వృత్తినే ధర్మంగా పెట్టుకున్న వారయితే భార్య ఆవేదననీ, ప్రియురాలి కౌగిలినీ కూడా వీడి వెళ్ళవలసి వస్తుంది. ఈ దులో మంటున్న రోగులు చుట్టూ ఉండేవారే. మిత్రుల్ని వీడి ముఖ్యుల్ని పరిశీలించే సరికే అతనికి అందుకే బోలెడు టైమ్ పడుతోంది..

తిన్నది అరక్క ఒళ్ళు కరక్క కొందరు, వెర్రికోర్కెలతో తీరుబడిగా అంటించుకున్న సుఖ వ్యాధుల్ని ఎంతైన ఖర్చు పెట్టి వదిలించుకోవాలనుకునే వారు మరి కొందరు, అతని కోసం కలలు కంటూ, కరిగి పోవాలనుకుని వచ్చినవాళ్ళు కొందరైతే ఇంకెవరి కౌగిట్లోనో కరిగి సందుకు ప్రతిఫలంగా కలిగిన మోయలేని బరువును దించుకోవాలనుకునేవారు మరికొందరు ఇలా ఎందరెందరో ఎవరి తొందర వారిది!

అవతలెంతకీ బయటి వారి వంతు రావటల్లేదు. అందరికీ సహనం చచ్చిపోతూంది. కూర్చున్న క్యూ కదలటంలేదు. ఇంక తాత వంతు రావడం ... ఆ దేముడి కెరుక. అందుకే రిక్షా రాములుకి సహనం చచ్చి పోయింది. పోనీ మరో చోటికి తీసుకెడదామంటే అక్కడికి దగ్గరల్లో మరేడాక్టర్ లేరే? ఎలా? ఎలా? ఎలా? ముందు ఎనిమంది దాటితే గానీ తాత వంతు రాదు. అంతదాకా ఈ ముసలి ప్రాణం ఉంటుందా? ప్రలాభం లేదు. మళ్ళీ ఎవరో ఒయ్యారి కార్లోంచి దిగింది. విలాసంగా బేగ్ ఊపుకుంటూ లోపలికి జారిపోయింది. ఎంతకీ రాదు. లోపల్నుంచి కిలకిలలు, కలకలలు! రాములికి ఒళ్ళు మండి పోతోంది. తాత పని అయిపోతూంది. నోట్లోంచి నురుగలు వస్తున్నాయ్. "తాతా...తాతా!" కుదిపి చూశాడు. లాభం లేదు. కట్టెపుల్లలా అయిపోతోంది శరీరం. పరుగున లోనికి దూసుకు వెళ్ళాడు. స్థాణువులా నిలబడి పోయాడు.

కంగారుపడిన డాక్టరు, ఆ అపస్మారం లనుకొని

## కన్నీటి కైవల్యం

గోడ కడుతున్నట్టు
స్వార్థంతో- పై పైకి పోయేవాడు
చూసేది-చూసేది శూన్యం!
బావి త్రవ్వుతున్నట్టు
సత్యాన్వేషణతో - గుండె లోతులకి
పోయేవాడు
చూసేది చూసేది అమృత జలం!
అఖండాన్ని ఖండించేది గోడ
ఖండాల్ని ఏకం చేసేది జలం!
అందుకే—
ముందు తరాల ఎద పొలాల్లో
ఏకత్వాన్ని పండించాలని
గోడలు కూల్చేస్తున్నాను
గుండెను త్రవ్వేస్తున్నాను
అపహాస్యంతో అడ్డు తగలకు!
ఎప్పటికైనా—
సత్యామృత జలం.కరుణతో
నా కళ్ళలో నిలవకపోదు
అది అమూల్యం!
అదే నే కోరుకునే కైవల్యం!!

-ఆచార్య తిరుమల

ఈ సంఘటనకి విస్తుపోయి ఒకరి నుంచి ఒకరు విడిపోయారు.

"రాస్కెల్ బుద్ధుండక్కర్లా? పిలవందే ఎవడురా నిన్ను రమ్మన్నది?" చెంప చెళ్ళుమంది.

"కాదు బాబూ తప్పయిపోనాది తాత.. తాత... చచ్చిపోతున్నాడు. వాడి ప్రాణాన్ని నిలబెట్టండి బాబూ" వేడుకున్నాడు.

"ఛీ బయటికి ఇదేమన్నా నీ గుడిసె అను కున్నావా? బొత్తిగా జ్ఞానం లేని పశువులు ఈ లేబర్ వెధవల బుద్ధే ఇంత ఛీ!...ఛీ.. ఒక టైమూ, పాడూ లేదు. ఇరవైనాలుగ్గంటలూ పేషెంట్లు పడి ఉంటారు. ఇక్కడ వీళ్ళ బాబు గారి ఎస్టేట్లు ఉన్నట్లు. నా కిప్పుడు భోజనం టైమయి పోయింది. పోండి!" చీత్కరించాడు విదేశాలకి వెళ్ళి ఎంతో జ్ఞాన సముపార్జన చేసి వచ్చిన డాక్టర్ అమరేంద్ర.

"పద డియర్! ఎప్పుడూ రోగాలు, మందులు పేషెంట్లు, తిండీ తిప్పలు కూడా లేకుండా ఎంత చాకిరీ చేసినా ఇంతే! ఈ రోగాలిలా పెరుగుతూనే ఉంటాయి పద! మళ్ళీ నీ కారెందుకు? గారేజ్ లోనే ఉండనీ" అంటూ చేయి అందించి అతన్ని లాక్కుపోయింది. క్షణంలో అంతా అలా తలకిందులైనందుకు అక్కడున్న వాళ్ళు విస్తుపోయారు. అంత వరకూ మూలుగుతున్న వారికి రోగం బాధ కంటే డాక్టరు అలా వెళ్ళిపోవటంతో ఉన్న కాస్త ఆశ చచ్చిపోవటం వల్ల మరింత మండిపడ్డారు. వాళ్ళు రాములు మీద విరుచుకు పడ్డారు. అదేం పట్టించుకోకుండా, రాములు గబగబా పరుగెత్తి తాతని కుదిపి కుదిపి చూశాడు.

తాత చచ్చిపోయి చాలా సేపైంది.

"అయ్యో! తాతా! చచ్చిపోనావా తాతా! మన పేదోళ్ళ బతుకులింతే తాతా!" కాస్సేపు బాధపడాడు చివరికి.

"అయిపోయింది తాతా ఈ కుళ్ళు ప్రపంచంలో నీ పాత్ర అయిపోయింది. పద పోదాం" అంటూ నలుగురి సాయంతో తాత శవాన్ని రిక్షాలో చేర్చాడు. శవాన్ని అతని గమ్యానికి చేర్చటానికి బయల్దేరింది రిక్షా.

"ఆళ్ళని మనం పానాల్తో ఇల్లు చేరుస్తాం తాతా, కానీ ఆళ్ళు మన పానాల్ని బొందిలోంచి బొందలోకి చేరుస్తారు. అదే ఆరికి మనకి తేడా! ఎందుకంటే ఆళ్ళు ఆళ్ళు ఖరీదు మనుషులు. మనం కటిక పేదలం మన పానాలకి ఖరీదు పిడికెడు బూడిద" రిక్షా రాములు సణుక్కుంటూ తొక్కుకు పోతున్నాడు శ్మశానం వైపు.

